కె.ఎన్.వై.పతంజలి

# గెలుపు సరే...
# బతకడం ఎలా?



**గెలుపు సరే... బతకడం ఎలా?**

*Gelupu sare.... Batakadam Elaa?*

*- KNY Patanjali*

*© : K. Prameela*

*this edition :* March 2017

*Copies :* 1000

*Patanjali's Caricature :* Jan opdebeeck, Belgium

*Book Making :* A. Giridhar

*Published by :*
*Visweswara Rao*
*on behalf of*

సాహితీమిత్రులు
Regd. No. 48/2012/IV విజయవాడ.

*For Copies :*
***Sahiti Mitrulu***
*28-10-16, Maszid Street, Arundalpet,*
*Karlmarx Road, VIJAYAWADA - 520 002*
*Ph. : 0866 2433359, Cell : 93929 71359*

***Prajasakthi Book House*** *& its all Branches*
***Visalandhra Publishing House*** *& its all Branches*
***Navodaya Book House,*** *Kachiguda, Hyderabad*

*Printed at*
***Sri Sri Printers***
*VIJAYAWADA - 520 002*
*Cell : 9490 634849*

₹ : **100**

*this book is printed on natural shade 70 gsm JK paper.*
*title 250gsm art board, mat & spot lamination. perfect binding.*
*for text 14 pt. priyanka, for quotations 15 pt. gowthami bold.*

*First Print* : September 2003, *(Published by : The Author)*
*with the support* : Sri Kakarlapudi Venkatapati Raju, *Patanjali's Cousign*
*Inside Illustrations* : Anwar, India
*Page Design* : M. Srinivas Kumar, Hyderabad

# గెలుపుసరే..., ముందు బతకడం ఎలా?



జీవితంలో ఎలాగ గెలవాలో, ఎలాగ విజయం సాధించాలో చెప్పిన వాళ్ళు అనేక మందున్నారు. ఎలాగ జీవించాలో చెప్పిన వాళ్ళు చాలా తక్కువ మంది. వేదాలు అందరికీ అందుబాటులో లేకపోవడం మూలాన ఏదో నష్టం జరిగిపోయిందని కొందరు బాధ పడుతూ వుంటారు. కానీ అది వాస్తవం కాదు. వేదాల్లో మన జీవితాలకు సంబంధించిన అంశాలేమీ లేవు. జీవితానికి సంబంధించిన అంశాలు చాణక్యుడు రాసిన అర్థశాస్త్రంలో వున్నాయి. విష్ణుశర్మ అనేవాడు రాసిన పంచతంత్రం కథలో వున్నాయి. అందుకనే పూర్వకాలంలో రాజులు తమ పిల్లలకు అవి రెండూ నేర్పించారు గానీ చతుర్వేదాలు బోధించలేదు. రామాయణం కథలో విశ్వామిత్రుడు రాముడ్నీ, లక్ష్మణుడ్నీ వెంటబెట్టుకుని అడవికి తీసుకెళ్ళి

# పిల్లలే గురువులు



చిన్న పిల్లలు ప్రకృతి స్వభావానికి చాలా దగ్గరగా వుంటారు. జీవితాన్ని బాగా అర్థం చేసుకుని, జీవిత పోరాటంలో ఆరితేరినవారు కూడా ప్రకృతి స్వభావానికి చాలా దగ్గరగా వుంటారు. పిల్లలు తమకు కావలసినదాన్ని అడిగో, కొట్టి కొరికో, ఏడ్చి బొబ్బలు పెట్టో తీసేసుకుంటారు. అమెరికా వాడు నాలుగు తన్ని లాక్కుంటాడు. పిల్లల్ని చూసి నేర్చుకోవడం మీకు నామోషీ అనిపిస్తే అమెరికావాడ్ని చూసి నేర్చుకోండి. నేర్చుకోగలిగిన ఓపిక వున్నవాడికి చిట్టెలుక దగ్గర నుంచి చాణక్యుడి వరకూ అందరూ గురువులే.

నికొలో మాకియ వెలీ అనే రాజ్యతంత్ర నిపుణుడంటే కమ్యూనిస్టులకూ, ప్రజాస్వామికవాదులకూ చాలా ఒళ్ళు మంట. ఎందుకంటే అతను యదార్థ జీవితం ఎలా వుంటుందో మొగమాటం లేకుండా చెప్పాడు. రాజుల పంచన చేరినవాళ్ళు ఏ రీతిగా జీవించాలో చెప్పాడు. జీవిత సూత్రాలు రాజులకూ, మనకూ ఒకటే. మాకియ వెలీ ఎంత గొప్ప జీవిత పరిశీలకుడో తెలుసుకోవడానికి అతడు రాజులకు చెప్పిన ఒక్క మాట చాలు.

....ఎవడ్ని అయినా చంపు కానీ వాడి ఆస్తి జోలికి మాత్రం పోవద్దు. ఎందుకంటే తండ్రిని చంపినవాడ్ని క్షమిస్తారు గానీ ఆస్తి కొట్టేసిన వాడ్ని ఎప్పుడూ క్షమించరు.

....ప్రజల్ని భయపెట్టు, ఎంత క్రూరంగా అయినా వుండు, కానీ వాళ్ళ ద్వేషానికి గురికావద్దు....జూలియస్ సీజర్ అంతటి మహావీరుడు తన సైన్యంలో ద్వేషాన్ని రగిలించి నడివీధిలో కత్తిపోట్లతో చచ్చిపోయాడు....



# ప్రజల స్వభావం

ఎవరి వల్ల తమకు ఎక్కువ లాభం కలుగుతుందో వాళ్ళనే ప్రజలు ఎక్కువ ప్రేమిస్తారు. పావలా ఉపయోగం ఉన్న వాడ్ని మోస్తున్నప్పుడు మరో పదిపైసలు ఎక్కువ లాభం చూపించే వాడు గానీ దొరికాడా, పావలావాడి పని సఫా. ముప్పై అయిదు పైసల వాడిదే రాజ్యం. ప్రజల స్వభావం వ్యక్తుల స్వభావానికి భిన్నంగా ఉండదు. ప్రజలకు లాభాలు కావాలి, స్వసుఖం కావాలి, తాము, తమ కుటుంబమూ తరతరాల పాటు సుఖసంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో బతకాలి. ఈ విషయంలో తిరుపతి వెంకటేశ్వరస్వామి పనికి వస్తే ఛలో తిరుపతి, షిర్డీ సాయిబాబా పనికి వస్తే ఛలో షిర్డీ, చిలుకూరు వెంకటేశ్వరస్వామి మనకి కావలసినవన్నీ సంచీలో సర్దేసి ఇచ్చేస్తున్నాడా, అయితే అక్కడికే పదండి. ఛలో చిల్కూరు. ఇదీ వరస. పన్నెండు రూపాయలు చేసే బియ్యం మూడు రూపాయలకే ఇస్తాడా? అయితే మనకి ఆ ఎన్టీ రామారావే ముఖ్యమంత్రి. ఈ ప్రజల స్వభావమే ఆయా దేవుళ్ళ, రాజకీయ నాయకుల బలం. అలాంటి ప్రజల నుంచే మీరు జవసత్వాలు సంపాదించుకోవాలి. మీ చుట్టూ ఉన్న వాళ్ళకి అరచేతిలో వైకుంఠం చూపించి, మీకోసమే గదా దీన్ని నేను నా అరచేతిలో పట్టుకు మోస్తున్నాను అని గానీ వాళ్ళకి ఆశ కలిగేట్టు ప్రవర్తిస్తే చాలు మీరు స్వర్గసౌఖ్యాలు అనుభవించవచ్చు. లాటరీ టిక్కెట్లు కొనుక్కున్నంత హుషారుగా ఎవరైనా వికలాంగుల బెనిఫిట్ షో టిక్కెట్లు కొనుక్కుంటారా? అమ్మినప్పుడు లాటరీ టిక్కెట్లు అమ్మాలిగానీ బెనిఫిట్ షో టిక్కెట్లు అమ్మకూడదు. అందుకని చాలా మంది వాటిని అంటకడతారు.



సానపట్టి, చిత్రహింసలు పెట్టకపోతే వజ్రం ఎలాగ మెరుస్తుంది.

- సిరికిపాలెం సామెత

# ప్రజల నమ్మకాలే కొందరి పెట్టుబడి





మరీ తియ్యగా వుండకు, నోట్లో
పడేసుకుని నమిలి మింగేస్తారు.
మరీ చేదుగా వుండకు,
నోట్లో పెట్టుకోగానే ఊసేస్తారు.

- యూదు సామెత

అబద్ధాల్ని నమ్మటం, కాకమ్మ కథల్ని నమ్మటం అనేది అత్యధిక సంఖ్యాకులు చేసే పని. ప్రజల ఈ నమ్మకం అనే బలహీనతే తెలివిగలవారి పెట్టుబడి. నువ్వు అందంగా వుండవు. కానీ వున్నావని నమ్ముతావు. కాబట్టి నిన్ను బుట్టలో వేసుకోవాలని చూసేవాడు నువ్వు చాలా అందంగా వున్నావని పొగుడుతాడు. నువ్వు మరీ అంత తెలివిగలవాడివి కావు. కానీ నీ తెలివి మీద నీకు అపారమైన నమ్మకం. కాబట్టి, నీకంటే తెలివైనవాడు తెచ్చిన, మెచ్చిన కనిపించని బుట్టలో ఉత్సాహంగా దూకేస్తావు. ఇంకొకడొస్తాడు, వాడికి ప్రజల్ని బుట్టలో పడేసుకోవడమనే విద్య తప్ప ఇంకో విద్య రాదు. వాడు మాయలు చేస్తాడు. నువ్వూ, నీలాంటివాళ్ళూ మీ అర్హతలకు మించిన కోరికలు నెరవేర్చుకోవడానికి వాడి కాళ్ళ మీద పడిపోతారు. దీనివల్ల వాడి దగ్గర ధనం రాశులుగా

# గెలుపు వెనుక సూత్రం



సత్యనారాయణరాజు గారు కానీ, విప్రో సంస్థ యజమాని ప్రేమ్‌జీ గానీ, ప్రపంచంలో వందల, వేలకోట్లు సంపాదించిన మిగిలిన ఐశ్వర్యవంతులు గానీ ఆ స్థాయికి చేరడానికి ప్రధాన సూత్రం ఒకటి ఉంది. అది వాళ్ళ ఊహాశక్తి. కొత్తగా ఆలోచించడం వల్ల పెద్దవాళ్ళు అయిన వారి సంఖ్య పెద్దది. అందరికీ తెలిసిన విషయాలే వారికీ తెలుసు కానీ, అందరితో బాటే బతుకుతూ, మిగిలిన వాళ్ళకంటే భిన్నంగా ఆలోచించిన వాళ్ళే సర్వసాధారణంగా గెలుస్తుంటారు. శాస్త్రవేత్తలు వ్యాపారస్తులు, కళాకారులు, రాజకీయ నాయకులు, వేదాంతులు, కవులు, రచయితలు, చివరికి మోసగాళ్ళు, హంతకులు కూడా ఈ బాపతే. ఈ శతాబ్దంలోఎవరూ ఊహించని పనిచేసి ప్రపంచాన్ని నివ్వెరపరిచిన మహామేధావి ఒసామాబిన్ లాడెన్.



రెండో పక్కకి కూడా
రెండో పక్క వుంటుందని
గుర్తు పెట్టుకో.

- తాళ్ళవలస సామెత



# ఎవరు పనికి వస్తారు?



జీవితంలో పైకి రావాలనే కోరిక లేనివారు ఎవ్వరూ వుండరు. ఆ పని చాలా కష్టసాధ్యమైంది. చుట్టూవున్న సమాజాన్ని సవ్యంగా అర్థం చేసుకుని, అందులో వున్న దుర్మార్గాన్ని, దొంగ నాటకాన్ని, దొంగ విలువలను గుర్తించకపోతే ఎవరూ పైకిరాలేరు. పేకాటరానివాడు పేకాటలో ఎలా గెలుస్తాడు? ఏ ఆటకైనా కొన్ని లక్షణాలు, ఆటను నడిపించే సూత్రాలు, ఆటలో ఎదుటవాడ్ని ఓడించే చాతుర్యమూ, గెలిచే చాతుర్యమూ తప్పకుండా వుంటాయి. జీవితానికి కూడా ఆటవిక లక్షణాలన్నీ వుంటాయి. అడవిలో జీవించే జంతువులకు కూడా ఆటవిక న్యాయం ఏమిటో తెలుసు. సమాజంలో జీవిస్తున్న మనుషులకు సామాజిక న్యాయం తెలియాలి. ఇతరుల సహాయం లేనిదే ఎవరూ గెలవలేరు. అది అందరికీ తెలుసు.

ఎవరి సహాయం తీసుకోవాలి? ఎవరు పనికి వస్తారు, అసలు పనికిరానివారెవరు అనే విషయాలు మొదట గుర్తించాలి. స్నేహితులనేవాళ్ళు పనికివచ్చే బాపతుకాదు. ఎందుకంటే వాళ్ళు నీ లోపాలను ఎత్తి చూపరు. నీ బలహీనతలు గమనిస్తారు. కానీ నీకు చెప్పరు. తమకు ఎంతో కొంత ప్రయోజనం వున్నదని గ్రహించినప్పుడు, ఆ మేరకు మాత్రమే వాళ్ళు నీకు సహాయం చేస్తారు. నువ్వొక ఇల్లు కొనుక్కోవడానికి బ్యాంకు నుంచి అప్పు సంపాదించాలంటే ఒక సెక్యూరిటీదారుడో, స్యూరిటీదారుడో కావాలి. స్నేహితుల్ని అడిగి చూస్తే తిప్పలే మిగులుతాయి. అయిదు వేలో, పది వేలో కమిషన్ తీసుకుని నీ ముక్కూ, మొగం తెలీనివాడు నీకు స్యూరిటీ ఇస్తాడు. ఇక్కడ పరస్పర ప్రయోజనం తప్ప వేరే సంబంధాలు ఏమీ ఉండవు. ఒకరికి రుణపడిపోయినట్లు నువ్వు నటించవలసిన అవసరంలేదు. నీకోసం త్యాగం చేసి, పెద్ద రిస్కు తీసుకున్నాను సుమా అని నీ స్నేహితుడు నీ దగ్గర ఫోజు కొట్టడానికి అవకాశం లేదు.

నువ్వు జీవితంలో పైకి రావడానికి నీ స్నేహితులకంటే నీ శత్రువులే పనికివస్తారు. వాళ్ళు నీ లోపాలు ఎత్తిచూపిస్తారు. నువ్వు వాటిని సవరించుకోవచ్చు. వాళ్ళు వీలైనంత నీకు అపకారం చేసి తీరుతారని నీకు స్పష్టంగా తెలుసు. కాబట్టి నువ్వు జాగ్రత్తగా వుండి

# రెండవ నంబరు డేంజరు జెండా



అసూయాగ్రస్తులు, కుళ్ళు మోతులూ కూడా ప్రమాదకరమైన శత్రువులే అవుతారు. వాళ్ళకి ధైర్యం తక్కువ. నిజం చెప్పే నైజం కూడా వుండదు. ఇలాంటి వాళ్ళు నీ పరువు ప్రతిష్టల్ని పురుగు డొల్చినట్లు డొలిచేస్తారు. కుమ్మరి పురుగులని అంటారే, వాటిలాగ నిరంతరం కొరుకుతూ ఉంటారు. అటువంటి వాళ్ళ జీవితంలో ఉండే అభద్రతాభావం ఇతరులకు ప్రమాదకరం. నేను సుఖంగా, సంతోషంగా, దర్జాగా బతకలేక పోతున్నప్పుడు నా శత్రువులు ఎందుకు బతకాలనే తర్కం వాళ్ళని నడిపిస్తుంది. అందువల్ల ఇలాంటి వాళ్ళని శత్రువులుగా గాని, స్నేహితులుగా గాని వుంచుకోవద్దు. స్నేహితులైతే శకునిలాగ, శత్రువైతే శల్యుడిలాగా దెబ్బ తీస్తారు. శకుని కథ, శల్యుడి కథ అందరికీ తెలిసే వుంటుంది.




# ఉత్తుత్తి విలువలు

సమాజంలో ఎప్పుడూ కొన్ని విలువలు చలామణీ అవుతుంటాయి. ఇవి దేశ కాల పరిస్థితులనుబట్టి మారుతూంటాయి. సర్వ సాధారణంగా ఒక మిధ్య కాని, ఒక అబద్ధం కానీ, మిధ్యాపూరితమైన ఒక విశ్వాసంగానీ వాటికి పునాదిగా వుంటుంది. దేవుడు అబద్ధం, అయితే అతడి కుమారుడైన యేసు క్రీస్తు నెలకొల్పిన మతం నిజం. లేని దేవుడి దూత అయిన మహమ్మద్ ప్రవక్త స్థాపించిన ఇస్లాం మతం నిజం. హిందూమతం కూడా అదే రకమైన అబద్ధాన్ని ఆశ్రయించుకుని కొనసాగుతోంది. ఈ మతాల మనుగడకు ఆ అబద్ధం ఎంత ముఖ్యమో, లెక్కలనే శాస్త్రం మనుగడకు సున్నా అనే అబద్ధం అంతే ముఖ్యం. ఒక చాక్లెట్‌ను చూపించవచ్చు. ఎన్నయినా చాక్లెట్లను చూపించి లెక్కించవచ్చు కానీ సున్నా చాక్లెట్‌ను చూపించలేము. సున్నా అనేది లేదు కాబట్టి సున్నాని చూపించలేము. కానీ లేని ఆ సున్నా వున్నదని నమ్మితేగానీ లెక్కలు సాధ్యం కాదు.

ఇదేవిధంగా మంచితనం, ధర్మం, సత్యవాక్కు, పౌరుషం, ఆత్మగౌరవం, మంచి చెడ్డలనే విలువలూ ఆ కోవలోకే వస్తాయి. లేని విలువలు వున్నట్టు నటించడమే నాగరికత. ఈ నాగరిక సమాజంలో అన్నిటికంటే ఆసక్తికరమైనదీ,



నీ శత్రువు మీద
బాణం అనుకుని
తిరిగివచ్చి నీకే తగిలే
బూమ్‌రాంగ్ విసరకు

- దత్త రాజేరు సామెత



# ముద్రల ప్రయోజనం

రెండో ప్రపంచ యుద్ధానికి కారకుడైన అడాల్ఫ్ హిట్లర్ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చాలా అవరోధంగా వున్నారు. నాజీ పార్టీ కంటే సోషలిస్టు పార్టీలు బలంగా వున్నాయి. వారిని దెబ్బతీయడం కోసం హిట్లర్ జర్మనీ పార్లమెంటు అయిన రీచ్‌స్టాగ్‌ని తగులబెట్టి కమ్యూనిస్టులు ఆ పని చేశారని ముద్రవేసి, కనిపించిన కమ్యూనిస్టునల్లా అరెస్టు చేసి వాళ్ళను దేశ ద్రోహులకింద చిత్రించి, పనిలో పనిగా తాను దేశభక్తుడనని ప్రచారం చేసుకోగలిగాడు. ఈ ముద్రే వాడి పెరుగుదలకు దోహదం చేసింది, లెనిన్ మరణానంతరం కుట్రలతో సోవియట్ యూనియన్ పాలకుడిగా ఎదిగిన జోసెఫ్ జుగాష్ విలీ స్టాలిన్ తన శత్రువులందర్నీ దేశద్రోహులుగా, ప్రజాద్రోహులుగా ముద్రవేసి, ఆ మేరకు వారి దగ్గర నుంచి సంజాయిషీ పత్రాలు రాయించుకుని మరీ వాళ్ళను చంపాడు. పదేళ్ళపాటు ఈ పరిస్థితి అమలుజరిపి శత్రువు అనేవాడు లేకుండా, శత్రుత్వం పెట్టుకోవడానికి ఎవరికీ ధైర్యం లేకుండా చేశాడు. శత్రు భయంకరుడు, దయాదాక్షిణ్యంలేనివాడు అనే ఇమేజ్ కల్పించుకుని ఆ ముద్ర చెరిగిపోకుండా జీవించగలిగాడు. మీరేదో ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ఒక మోరు వేయించుకోవాలి. ఆ మోరు చెరిగిపోకుండా జాగ్రత్త పడాలి. ఆ మధ్య చనిపోయిన ఒకానొక బడా పారిశ్రామికవేత్త నోటుపత్రం లేని అప్పులకు కూడా నెలనెలా టంచనుగా వడ్డీ ఇచ్చేవాడు. నిజాయితీకి మారుపేరు అనే మోరు సంపాదించుకున్నాడు. రెండు, మూడు జిల్లాల నుంచి సంపన్న రైతులు వచ్చి వేలు, లక్షలు ఆయన చేతిలో



ఏదైనా
కొనడానికి వెళ్ళావనుకో ....
కళ్ళనే నమ్ము
చెవుల్ని చచ్చినా నమ్మకు.

- చెక్ దేశపు సామెత

# మీ కోసం ఈ లోకం





ఎవడ్నయినా శత్రువుగా
మార్చుకోవాలంటే వాడికి
చిన్న ఉపకారం చేస్తే సరి.

- జోన్స్‌మోటో

ఈ లోకం మీ కోసం బతుకుతోంది. సూర్య చంద్రులు, ఎండ వానలు, రుతువులూ అన్నీ కూడా మీ కోసమే, మీ సౌకర్యం కోసమే వున్నాయి. మీ చుట్టూ వున్న జనం మీ సౌఖ్యం కోసం, మీ సేవ కోసం బతుకుతున్నారు. ఈ సూత్రం ఎన్నడూ మరిచిపోకూడదు. చిన్న పిల్లలు అదే అనుకుంటారు. అందుమూలాన వారికి లోకం మీద ఒక పెత్తనం ఏర్పడుతుంది. బాల్యం, యవ్వనం దాటిపోయి, నడివయసు వచ్చేసరికి లోకం మనకోసం బతకడంలేదనీ, మన వాటా మనకు



# సుల్తాన్ షుజా వెర్రితనం



మొఘలాయి చక్రవర్తుల చరిత్ర నుంచి ఈ నమ్మకానికి సంబంధించిన ఒక ఉదాహరణ. షాజహాన్ చక్రవర్తి ముసలివాడై బలహీనపడిపోయాడు. అతని కొడుకులు దారాషికో, ఔరంగజేబు, సుల్తాన్ షుజా, మొరద్ బక్షల మధ్య సింహాసనం కోసం ఘోరమైన యుద్ధాలు జరుగుతున్నాయి. సుల్తాన్ షుజా, ఔరంగజేబు దళాల మధ్య గంగా నదీ తీరాన ఘోరమైన పోరాటం జరుగుతోంది. ఔరంగజేబు, సుల్తాన్‌షుజా తలో ఏనుగుమీద నుంచి యుద్ధం చేస్తున్నారు. ఔరంగజేబు సైన్యం దెబ్బతినేసింది. ఔరంగజేబు ఏనుగును నడిపిస్తున్న మావటికి ఒక బాణం తగిలి అక్కడికక్కడే చచ్చిపోయాడు. ఔరంగజేబు ఏనుగు దిగిపోయి గుర్రం ఎక్కిపారిపోవడానికి సిద్ధంగా వుండగా ఔరంగజేబుకు సహాయ వేదికగావున్న మీం జుమ్లా అనే మంత్రి దక్కన్ ... అదిగో దక్కన్ ... దాన్ని పట్టుకోవాలి అనే నినాదాలతో ఔరంగజేబును ఉత్సాహపరిచాడు. ఔరంగజేబు ఏనుగు మీదే యుద్ధం కొనసాగించాలని నిర్ణయించాడు. అయితే అతడి సైన్యం పారిపోతున్నది.

ఆ యుద్ధంలో దాదాపు గెలిచేసిన సుల్తాన్ షుజా పారిపోతున్న శత్రువును వెంబడిస్తున్నాడు. అల్లా వెర్దీఖాన్ అనే మంత్రి అతడి వెంట వున్నాడు. పారిపోతున్న శత్రు సైన్యాన్ని చూసి, వాడు సుల్తాన్ దగ్గరకు వచ్చి, అయ్యా, శత్రువు చాలా వేగంగా పారిపోతున్నాడు. ఏనుగు ఎంత భారీగా, దర్జాగా వున్నా పరుగులో గుర్రానికి సమానం కాదుగదా ...... తమరు పంచ కల్యాణివంటి గుర్రం ఎక్కి శత్రువును తరిమి తరిమి దుంప నాశనం చేయండి అని సలహా ఇచ్చాడు. సుల్తాన్‌షుజా తన మంత్రి హితవచనాన్ని, యుద్ధతంత్రాన్ని నమ్మి ఏనుగు దిగిపోయి గుర్రం ఎక్కాడు. అతడి అనుచరులు, పారిపోతూ వెనక్కి చూస్తున్న శత్రువులు ఏనుగు మీద సుల్తాన్‌షుజా కనిపించకపోయేసరికి అతడు చనిపోయాడని, లేదా యుద్ధరంగం నుంచి పారిపోయాడని భావించారు. నిమిషాల మీద

కౌరవులకు తోడుగా వెళ్ళే అవకాశం ఉందని అనుమానించిన కృష్ణుడు ఏకలవ్యుడ్ని హత్య చేశాడు. వెర్రితనానికి ఎవరైనా అలాంటి శిక్ష అనుభవించవలసిందే. అర్జునుడికి పోటీ లేకుండా చేయడం కోసం ద్రోణుడు ఏకలవ్యుడి గొంతు కోశాడు. అదే రకంగా సహజ కవచ కుండలాలూ ఇంద్రుడికి దానం చేసి కర్ణుడు దెబ్బతిన్నాడు. ఒక్క అర్జునుడి కోసం ద్రోణుడు, ఇంద్రుడూ ఏకలవ్యుడ్నీ, కర్ణుడ్నీ దగాచేసి వాళ్ళ జీవితాలు నాశనం చేశారు. ఇందులో వాళ్ళు బావుకున్నది ఏమీ లేదు. అదీ అర్జునుడి చాతుర్యం. అమాయకులూ, మంచివాళ్ళు ఈలోకంలో ఎందుకూ పనికిరారు. గొంతు కోతలవాళ్ళే సుఖంగా బతుకుతారు. అర్జునుడు ఎక్కడా బైటపడలేదు. ద్రోణుడి చెడ్డతనం, ఇంద్రుడి కక్కుర్తి, కృష్ణుడి మాయ, భీష్ముడి మూర్ఖత్వం బైటపడ్డాయి గానీ అర్జునుడి అసలు స్వరూపం ఈ రోజుకీ తెలియలేదు. అదీ బతుకుతెరువు. అర్జునుడు ఈ విద్యలో కళాప్రపూర్ణుడు. నీ చేతికి మట్టి అంటరాదు, ఆ పెంట పనులు వేరే వాళ్ళ చేత చేయించు. అది అర్జునుడు పాటించిన నీతి. ఈ కళాప్రపూర్ణుడి పెద్దన్న మహా భారతరత్న, పేరు ధర్మరాజు.



**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Gelupu+Sare+Batakadam+Yela

* * *